# ప్రత్యేక శిక్షణ కేంద్రం
# (అభ్యసన దీపిక)

# సాంఘిక శాస్త్రం

## (ప్రాథమికోన్నత స్థాయి)



# ప్రత్యేక శిక్షణ కేంద్రం

# సాంఘిక శాస్త్రం

(ప్రాథమికోన్నత స్థాయి)

**రూపొందించినవారు**


1) **శ్రీ సుంకరి రాంబాబు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గరుడబిల్లి, విజయనగరం జిల్లా

2) **డా॥ మహేశ్వరరావు సురెడ్డి,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రావికమతం, విశాఖపట్నం జిల్లా

3) **శ్రీ వై. రవి,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ఎం.పి.యు.పి. స్కూల్, కన్నేపల్లి, అనంతపురం జిల్లా

4) **శ్రీమతి వి.పి.కె.ఎల్. సుశీల ఇంకొల్లు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవుల దీవి, గుంటూరు జిల్లా

5) **శ్రీ వి.వి. విజయరామారావు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ఎం.పి.యు.పి. స్కూల్, వెలగపూడి, ప్రకాశం జిల్లా

6) **శ్రీ దేవరకొండ శివశంకర్,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
పి.వి.సి.ఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రపాక, కృష్ణా జిల్లా

7) **శ్రీ రవిశంకర్ గొల్లమందల,** ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, ధర్మాపురం, కడప జిల్లా

8) **శ్రీ ఎస్. రాజశేఖర్ రెడ్డి,** ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, వెల్లంపల్లి, ప్రకాశం జిల్లా


## సంపాదకులు

## ప్రధాన సలహాదారులు

## సమన్వయము & మార్గదర్శనం

# 6వ తరగతి

## సాంఘిక శాస్త్రం

# 1 పటాలు చదవడం మరియు తయారీ

ఆశించిన ఫలితాలు ...
- పటాలను చదవగలుగుతారు.
- పటాలను తయారు చేయగలుగుతారు.

## కృత్యం - 1

మీరు సెలవులలో మీ స్నేహితుని ఇంటికి వెళ్దాం అనుకున్నారు. ఈ దిగువున మీ స్నేహితుని ఇంటికి వెళ్లే దారిని తెలుపు చిత్రము కలదు. దానిని పరిశీలించండి.





1. ఈ చిత్రము ఆధారంగా మీ స్నేహితుని ఇంటికి చేరుకోగలవా?
2. ఈ చిత్రము ఆధారంగా మీరు ఏ దిక్కుకు ప్రయాణిస్తున్నారో చెప్పగలవా?
3. ఈ చిత్రము ఆధారంగా బస్టాండ్ నుండి మీ స్నేహితుని ఇంటికి మధ్యదూరాన్ని చెప్పగలవా?

## కృత్యం - 2

విద్యార్థులను పాఠశాల మైదానంలోకి తీసుకువెళ్లి, ఒక విద్యార్థిని సూర్యునికి ఎదురుగా నిల్చోబెట్టి దిక్కులను పరిచయం చెయ్యాలి.

## కృత్యం - 3

ఈ దిగువ చిత్రాన్ని పరిశీలించండి.




1. ఈ చిత్రము ఆధారంగా మీరు ఏ దిక్కుకు ప్రయాణిస్తున్నారో చెప్పగలరా?

| | | | |
|---|---|---|---|
| పటానికి పైన గల దిక్కు | - ఉత్తర, | కుడి వైపు గల దిక్కు | - తూర్పు, |
| దిగువన గల దిక్కు | - దక్షిణ | ఎడమ వైపు గల దిక్కు | - పశ్చిమ |

## కృత్యం - 4

ఈ దిగువ చిత్రాన్ని పరిశీలించండి.




1. ఈ చిత్రము ఆధారంగా బస్టాండ్ నుండి మీ స్నేహితుని ఇంటికి మధ్య దూరాన్ని చెప్పగలవా?
2. ఆ దూరం ఎంతో అంచనా వేసి చెప్పండి?

వాస్తవ దూరాన్ని తగ్గించి పటాన్ని గీయటానికి తోడ్పడేదే **"స్కేలు".**

## కృత్యం - 5

ఈ దిగువ చిత్రాన్ని పరిశీలించండి.





1. ఈ చిత్రంలో ఇల్లును ఏ చిహ్నాంతో లేదా ఏ రంగుతో చూపారు?
2. ఈ చిత్రంలో బడిని ఏ చిహ్నాంతో లేదా ఏ రంగుతో చూపారు?

వాస్తవ అంశాలను మాన చిత్రంలో చూపడానికి ఉపయోగించే సూచికలను **"చిహ్నాలు (గుర్తులు)"** అందురు.

- ఒక ప్రదేశము యొక్క నమూనాను దిక్కులు, స్కేలు, చిహ్నాలతో సూచించినదే "పటము" (మానచిత్రము).
- స్కేలు, దిక్కులను చూపని చిత్రాన్ని "చిత్తు చిత్రము" అందురు.

## పటము - చిహ్నాము

దిగువ చిత్రము ఆధారంగా వివిధ గుర్తులను, అవి సూచించు అంశాలను విద్యార్థులచే చెప్పించాలి.




పటం 1. చిహ్నాలను ఎలా ఉపయోగించాలో ఈ మ్యాపును గమనించి తెలుసుకోండి

1. పటములో ఉపయోగించడానికి కొన్ని గుర్తులను తయారు చేయండి.
2. ప్రక్క పటములో గుర్తులను ఉపయోగించి మీ గ్రామ పటాన్ని తయారు చేయండి.
3. ప్రక్క పటములో ఉపయోగించిన స్కేల్‌ను రాయండి.
4. శ్రీపురం గ్రామానికి గుడి ఏ దిక్కులో కలదు.

# 2 గ్లోబు - భూమికి నమూనా

ఆశించిన ఫలితాలు ...
- అక్షాంశాలు, రేఖాంశాలు గురించి తెలుసుకుంటారు.
- ఖండాలను, మహాసముద్రాలను గుర్తిస్తారు.




## కృత్యం - 1

1. మనము దేనిపైన నివసిస్తున్నాము?
2. భూమి ఏ ఆకారంలో ఉంది?
3. భూమి ఆకారంగా గల వస్తువులను చెప్పండి?

భూమికి నమూనాగా "గ్లోబు" ను పిలుస్తారు.


## కృత్యం - 2

గ్లోబును పరిశీలిస్తూ, ఈ దిగువ ప్రపంచ పటంలో ఖండాలు, మహాసముద్రాలను గుర్తించండి.




## అక్షాంశాలు :

భూమిపై అడ్డముగా గీయబడిన ఊహారేఖలను "అక్షాంశాలు" అందురు. భూమికి మధ్య గుండా గీయబడిన అతి పెద్ద వృత్తాన్ని భూమధ్యరేఖ అందురు. భూమధ్యరేఖకు సమాంతరంగా, వృత్తాకారంలో పైన 90 ఉత్తర అక్షాంశాలు, క్రింద 90 దక్షిణ అక్షాంశాలు కలవు. కావున వీటిని సమాంతరరేఖలు అందురు. భూమధ్యరేఖతో కలిపి మొత్తం 181 అక్షాంశాలు కలవు.




## రేఖాంశాలు :


భూమిపైన ఉత్తర, దక్షిణ ధృవాలను కలుపుతూ నిలువుగా గీయబడిన ఊహారేఖలను రేఖాంశాలు అందురు. ఇవి మొత్తము 360. ఇవి అర్ధ వృత్తాలు. 0 డిగ్రీల రేఖాంశాన్ని ప్రధాన రేఖాంశం లేదా గ్రీనిచ్ రేఖాంశం అందురు. గ్రీనిచ్ రేఖాంశంనకు కుడి వైపున 179 తూర్పు రేఖాంశాలు, ఎడమ వైపున 179 పశ్చిమ రేఖాంశాలు కలవు. 180 డిగ్రీల రేఖాంశాన్ని తూర్పు, పశ్చిమ రేఖాంశం అని పిలుస్తారు. దీనినే అంతర్జాతీయ దినరేఖ అందురు.



అక్షాంశాల పరంగా భూమిని ఉత్తర, దక్షిణ అర్ధగోళాలుగాను మరియు రేఖాంశాల పరంగా భూమిని తూర్పు, పశ్చిమ అర్ధగోళాలుగాను విభజించవచ్చు.

## కృత్యం - 3

దిగువ చిత్రాన్ని చూసి నల్లని రంగులో చూపిన అర్ధగోళం పేరును వాటి క్రింద ఇచ్చిన గడిలో రాయండి.



## కృత్యం - 4

కింది వాక్యాలు సరైనచో (✔) గుర్తును, కానిచో (×) గుర్తును ఉంచండి.

1. అక్షాంశాలు, రేఖాంశాలు ఊహారేఖలు. ( )
2. భూమధ్యరేఖ అక్షాంశ రేఖలలో పొడవైనది కాదు? ( )
3. రేఖాంశాలన్నీ ఒకే పొడవును కలిగి ఉంటాయి. ( )
4. గ్రీనిచ్ రేఖాంశాన్ని $0^0$ రేఖాంశం అని కూడా అంటాం. ( )
5. గ్లోబు భూమికి ఒక నమూనా కాదు. ( )

# 3 ఆంధ్రప్రదేశ్ - భూస్వరూపాలు

ఆశించిన ఫలితాలు ...

- భూస్వరూపాలలోని రకాలను తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని భూస్వరూపాలను తెలుపుతారు.
- మైదానాలు, పీఠభూములు, పర్వత ప్రాంతాలలో ప్రజల జీవన విధానంలో తారతమ్యాలను చెబుతారు.

## కృత్యం - 1

- మీరు ఎక్కడ నివసిస్తున్నారు.
- మీ గ్రామము పేరు ఏమిటి?
- మీ గ్రామములో భూమి అంతా ఒకే విధంగా ఉందా?


భూమి పైన గల ఎత్తుపల్లాలను "భూస్వరూపాలు" అందురు. వీటిని మూడు రకాలుగా విభజించవచ్చు.


అవి : 1. మైదానాలు
2. పీఠభూములు
3. పర్వతాలు













నదులు, సముద్రములో కలిసే ముందు త్రిభుజాకారంలో ఏర్పడే మైదానాన్ని "డెల్టా" అందురు.

## ఆంధ్రప్రదేశ్ – భూస్వరూపాలు

ఆంధ్రప్రదేశ్ భూస్వరూపాలను మూడు వర్గాలుగా విభజించవచ్చు. అవి:

1. తీర మైదానాలు
2. తూర్పు కనుమలు
3. దక్కన్ పీఠభూమి




మీ ఉపాధ్యాయుని సహాయంతో

- ❖ పటము–1 ఆధారంగా, పటము–2 లో తీరమైదానాలు గల జిల్లాను గుర్తించండి.
- ❖ పటము–1 ఆధారంగా, పటము–2 లో దక్కన్ పీఠభూమి గల జిల్లాలను గుర్తించండి.

## కృత్యం - 2

### భూస్వరూపాలు - ప్రత్యేకతలు పరిశీలించండి

| క్ర.సం. | అంశం | మైదానాలు | పీఠభూములు | పర్వతాలు |
|---|---|---|---|---|
| 1 | నేలలు | సారవంతమైన ఒండ్రు, నల్లరేగడి | రాళ్ళతో కూడిన నేల పొర కల్గి వుంటుంది. | పూర్తి రాళ్ళతో కూడి వుంటుంది. |
| 2 | వర్షపాతం | ఎక్కువ | తక్కువ | ఎక్కువ. నదులు జన్మిస్తాయి. |
| 3 | పంటలు | వరి, చెరకు, పప్పు ధాన్యాలు, పసుపు, కంద | వేరుశనగ, వరి, చెరకు, పత్తి, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు | మొక్కజొన్న, దుంపలు, జొన్న, చిరుధాన్యాలు, కందులు, పెసర |
| 4 | కూరగాయలు, తోటలు | అన్ని రకాల కూరగాయలు, జామ, సపోట, అరటి, బొప్పాయి | తక్కువగా పండుతాయి. బత్తాయి, నిమ్మ, సపోట | వంగ, మిర్చి, గోంగూర, చిక్కుళ్ళు |
| 5 | సాగునీరు | కాలువలు, చెరువులు, బోరుబావులు | బావులు, చెరువులు, గొట్టపుబావులు | వర్షాధారం |
| 6 | భూమి యజమాని, కౌలుదారు విధానం | కౌలుదార్లు ఎక్కువ | కౌలుదార్లు తక్కువ | పోడు వ్యవసాయం |
| 7 | ఇళ్లు | అన్ని రకాల ఇళ్లు | రాళ్లు, బురద, మట్టితో నిర్మిస్తారు. | మట్టి, వెదుర్లతో గుడిసెలు |
| 8 | జంతువుల పెంపకం | ఎద్దులు, ఆవులు, దున్నపోతులు, గొర్రెలు | ఆవులు, గొర్రెలు, గేదెలు | మేకలు, గొర్రెలు, పందులు, కోళ్ళు, కుక్కలు |
| 9 | ఇతర వృత్తులు | బుట్టల అల్లకం, చేపలు పట్టటం, కోళ్ల పెంపకం, పందుల పెంపకం | కాల్చిన బొగ్గు, ఇటుక తయారీ | తేనె సేకరణ, బుట్టలు, తట్టలు తయారు |
| 10 | రోడ్డు రవాణా | వివిధ నగరాలకు, పట్టణాలకు రవాణా సౌకర్యం | రవాణా సౌకర్యం తక్కువ | లేదు |

1. పై పట్టిక ఆధారంగా మైదాన ప్రాంతాలను గురించి మీ సొంత వాక్యాలలో చెప్పండి.
2. పై పట్టిక ఆధారంగా పర్వత ప్రాంతాలను గురించి మీ సొంత వాక్యాలలో చెప్పండి.
3. పై పట్టిక ఆధారంగా పీఠభూమి ప్రాంతాలను గురించి మీ సొంత వాక్యాలలో చెప్పండి.


# 4 ఆదిమానవులు

ఆశించిన ఫలితాలు ...

- ఆదిమానవులను గురించి వివరిస్తారు.
- ఆదిమానవునికి, ఆధునిక మానవునికి జీవన విధానంలో తారతమ్యాలను తెలుపుతారు.

## కృత్యం - 1

దిగువ బొమ్మలను చూసి, మీ ప్రతిస్పందనను ప్రక్కన రాయండి.



దిగువ బొమ్మలను చూసి, మీ ప్రతిస్పందనను ప్రక్కన రాయండి.




మానవులు భూమి పైన ఎంత కాలం నుండి నివశిస్తున్నారో ఊహించండి....

ప్రాచీన మానవుడు వాడిన పరికరాల స్వభావాన్ని బట్టి పూర్వ చారిత్రక యుగాన్ని మూడు భాగాలుగా విభజించారు. అవి 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం

## ప్రాచీన శిలాయుగం

మానవుడు ఈ యుగంలో వాడిన పనిముట్లు శిలలతో చేసినవి కావడం వలన ఈ యుగాన్ని ప్రాచీన శిలాయుగంగా పిలిచినారు. ప్రాచీన శిలాయుగంలో ప్రజలు జంతువులను వేటాడి మాంసాన్ని ఆహారంగా తీసుకునేవారు. వారు ఒక చోట నుండి మరొక చోటుకు సంచరిస్తూ గుహల్లో జీవించేవారు. జంతువులను వేటాడుటకు మొరటుగా వున్న రాతి పనిముట్లను వినియోగించారు. వారు వాడిన పరికరాల్లో బరువైన చేతి గొడ్డళ్ళు, గులకరాయి, మూలరాయి, పదునైన చేతి గొడ్డళ్ళు గలవు.



ప్రాచీన శిలాయుగం నాటి మానవుని జీవన విధానం – పనిముట్లు

**1. ప్రాచీన శిలాయుగంలో మానవుని జీవనం గురించి రాయండి.**

______________________________

______________________________

______________________________

**2. సరియైన సమాధానాన్ని బ్రాకెట్లలో ఉంచండి.**

1) మొట్ట మొదటి మానవుడు దేనిని పనిముట్టుగా వాడాడు? (    )

ఎ) రాయి   బి) కర్ర   సి) బాణము   డి) మట్టి ముద్ద

2) ప్రాచీన మానవుని జీవనం ఎలా ఉండేది? (    )

ఎ) స్థిరంగా   బి) సంచరిస్తూ   సి) చిన్న గుడిసెలు   డి) ఏదీ కాదు

## మధ్య శిలాయుగం



మధ్య శిలాయుగం నాటి మానవుని జీవన విధానం

పై పటాన్ని పరిశీలించి మానవుని జీవనంలో వచ్చిన పరిణామ క్రమాన్ని చెప్పగలరా?

మధ్య శిలాయుగంలో మానవుడు నిప్పును కనుగొనడం వలన ఆహారం వండుకొని తినడం ప్రారంభించాడు. ఈ యుగమునందు వాడిన పరికరాలు మొనదేలినవిగాను, చతుర్భుజాలు, త్రిభుజాలు, అర్థ చంద్రాకారంగా ఉన్నాయి. ఈ పరికరాలను కొయ్యతో పిడులుగా చేసి ఉపయోగించారు. స్థిర నివాసం ఏర్పరుచుకొని వ్యవసాయం చేయడం జరిగింది. ఆవు, మేక, కుక్కలను మచ్చిక చేసుకున్నారు.

**1. మధ్య శిలాయుగం నాటి పరిస్థితులను రాయండి.**

______________________________________________

______________________________________________

______________________________________________

**2. సరియైన సమాధానాన్ని బ్రాకెట్లలో ఉంచండి.**

1) నిప్పును కనుగొనడం ఏ శిలాయుగంలో జరిగింది? ( )

ఎ) మధ్య శిలాయుగం బి) నవీన శిలాయుగం సి) ప్రాచీన శిలాయుగం

2) మధ్య శిలాయుగంలోని మానవుడు ఎందువలన మాంసం వండుకొని తినగలిగాడు? ( )

ఎ) మొనదేలిన పరికరాలు


బి) వ్యవసాయం చేయడంవలన

సి) నిప్పును కనుగొనడం వలన

నవీన శిలాయుగంలో పదునైన సూక్ష్మ రాతి పనిముట్లను తయారు చేసుకున్నారు.

## నవీన శిలాయుగం

వ్యవసాయానికి ఉపయోగపడే పనిముట్లను తయారు చేసుకున్నారు



నవీన శిలాయుగంలో మానవుడు వాడిన పనిముట్లు

**పటంలో గల పరికరాల ద్వారా మీరు ఏమి గమనించారు? ఇవి ఏఏ పనులకు వాడి ఉంటారో ఆలోచించి రాయండి.**

______________________________

______________________________

**ప్రస్తుతం ఆ పనులకు ఎలాంటి పరికరాలను వాడుతున్నామో రాయండి.**

______________________________

______________________________

**మీ ఇంట్లో వాడుతున్న వివిధ పనిముట్లు, వాటి ఉపయోగాలు వ్రాయండి.**

| క్ర.సం. | పనిముట్లు | ఉపయోగాలు |
|---|---|---|
| 1. | గొడ్డలి | కట్టెలు నరకడానికి |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |
| 6. | | |

నవీన శిలాయుగంలో మానవుడు వాడిన పనిముట్లు చాలా పదునైనవిగా ఉండేవి.

ఈ యుగంలో కుమ్మరి చక్రాన్ని కనుగొన్నారు. దీని సహకారంతో మట్టి పాత్రలు, కుండలు తయారుచేసారు. ఉన్నితో వస్త్రాలను తయారు చేయడం వీరికి తెలుసు. గవ్వలు, ఎముకలతో తయారుచేసిన ఆభరణాలు ధరించారు.

తర్వాత కాలంలో అనేక పరిశ్రమల అభివృద్ధికి చక్రం ప్రధాన కారణమైనది.

## కృత్యం - 2

1. మీకు తెలిసిన వాటిలో చక్రం సహాయంతో నడిచే వాటిని కొన్నింటిని తెల్పండి.

ఉదా :- సైకిలు

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

2. పూర్వ చారిత్రక యుగాన్ని ఎన్ని భాగాలుగా విభజించారు? అవి ఏవి?

__________________________________________________

__________________________________________________

3. దిగువ పట్టికలోని అంశాలు ఏ యుగంలో ఎలా వుండేవో రాయండి.

| క్ర.సం. | అంశం | ప్రాచీన శిలాయుగం | మధ్య శిలాయుగం | నవీన శిలాయుగం |
|---|---|---|---|---|
| 1. | ఆహారం | | | |
| 2. | దుస్తులు | | | |
| 3. | పనిముట్లు | | | |
| 4. | నివాసం | | | |
| 5. | నూతన ఆవిష్కరణలు | | | |

# 5 నేటి వ్యవసాయం - ఉత్పత్తుల అమ్మకం

ఆశించిన ఫలితాలు ...
- వివిధ రకాల పంటలను చెబుతారు.
- మార్కెట్, కనీస మద్ధతు ధరలను వివరిస్తారు.

## కృత్యం - 1

- మీకు తెలిసిన కొన్ని పంటల పేర్లను రాయండి?
- పంటలను పండించడానికి కావలసిన ముడి సరుకులను కొన్నింటిని రాయండి?
- మీ గ్రామంలో వ్యవసాయం చేయడానికి ఉపయోగించే పరికరాలను రాయండి?

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం ప్రధానమైనది. సుమారుగా 2/3 వంతు గ్రామీణ కుటుంబాలు వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. ప్రతి ఐదుగురు రైతులలో నలుగురు చిన్న రైతులే ఉన్నారు. నేడు వ్యవసాయ రంగంలో మార్పులు వస్తున్నాయి. వరి మన ప్రధాన ఆహార పంట. రాగులు, జొన్నలు, పప్పు ధాన్యాల వంటి ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలైన పత్తి, చెరకు, వేరుశనగ, మిరప వంటివి పండించడం ప్రారంభమైంది. ఈ పంటలన్నింటికీ విత్తనాల కొనుగోలు, నీటి సరఫరా, మందులు, ఎరువులకు పెద్ద మొత్తంలో పెట్టుబడి అవసరం. దీని కోసం రైతులు అప్పులు తీసుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో సగం కంటే ఎక్కువ మంది రైతులు బోరుబావుల మీద ఆధారపడి ఉన్నారు. దీని కారణంగా భూగర్భ జలవనరులు పడిపోతున్నాయి. వర్షం మీద ఆధారపడే వారి శాతం పెరుగుతూ ఉంది. ఇవన్నీ చిన్న రైతులను పంట నష్టాలకు గురి చేస్తున్నాయి. కూలీలకు వ్యవసాయ రంగంలో సంవత్సరం పొడవునా పని లభించక పక్క గ్రామాలకు, పట్టణాలకు వలస వెళుతున్నారు.

## కృత్యం - 2

పై పేరాను చదివి, దిగువ పట్టికను పూరించండి.

| ఆహార పంటలు | వాణిజ్య పంటలు |
|---|---|
| | |

## కృత్యం - 3

మీ గ్రామంలో వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కడ అమ్ముతారు?
మీ ప్రాంతంలో ఎక్కువగా అమ్మే వ్యవసాయ ఉత్పత్తులు ఏవి?

రైతులు తాము పండించే పంటలను వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మి వెంటనే డబ్బును పొందుతారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం వరి, గోధుమ, పత్తి, వేరుశనగ, పప్పు ధాన్యాలు మొదలైన పంటలకు "కనీస మద్దతు ధరను" ప్రకటిస్తుంది.

పంట పండించడానికి అయ్యే ఖర్చు ఆధారంగా ప్రభుత్వం నిర్ణయించు ధరను "కనీస మద్దతు ధర" అందురు.






## కృత్యం - 4

మీ ప్రాంతంలో రైతులు పంటలు అమ్మే విధానాన్ని తెలుసుకొని సమాచారాన్ని దిగువ పట్టికలో నమోదు చేయండి.

| పంటపేరు | ఎవరికి / ఎక్కడ అమ్ముతారు | మద్దతు ధర | అమ్మే ధర |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |


# 6 మొదటి సామ్రాజ్యాలు

ఆశించిన ఫలితాలు ...
- మహాజనపదాలను గూర్చి వివరిస్తారు.
- యుద్ధ నష్టాలను గ్రహిస్తారు.
- మతసహనాన్ని పెంపొందించుకుంటారు.

పెద్ద సామ్రాజ్యాలను, గణతంత్రాలను తొలినాళ్ళలో రాజులు, చక్రవర్తులు, ఎలా ఏర్పాటు చేయగలిగారో తెలుసుకుందాం.

ఉత్తర భారతదేశ విశాల మైదానాన్ని గంగా, సింధు మైదానం అని పిలుస్తారు.

మొదట్లో వివిధ తెగలు ఈ మైదానంలోని అనుకూల ప్రాంతాలలో వ్యవసాయం చేస్తూ స్థిరపడ్డాయి. వారు స్థిరపడిన ప్రాంతాన్ని 'జనపదం' అని పిలుస్తారు.




- ఆనాటి ప్రజలకు వ్యవసాయం ముఖ్య వృత్తిగా ఉండేది.
- బానిసలు, వివిధ వృత్తి పనివారు ఉండేవారు.
- పట్టణాలు, నగరాలలోను ప్రజలు నివసించేవారు.
- రైతులు మెరుగైన సాగునీటి వసతులను, వ్యవసాయ విధానాలను అనుసరించి అధిక ఉత్పత్తి సాధించడానికి రాజులు ప్రోత్సహించేవారు.
- ప్రజల నుంచి రాజులు పన్నులు వసూలు చేసేవారు.
- రాజులు సొంత సైన్యం కలిగి ఉండి రాజధాని నగరాలలో నిర్మించిన కోటలలో ఉండేవారు.
- రాజులు నిరంతరం రాజ్య విస్తరణకు యుద్ధాలు చేసేవారు. సైన్యానికి జీతాలు ఇచ్చేవారు.
- గంగానదికి ఇరువైపులా మగధ రాజ్యం బలమైన రాజ్యంగా ఎదిగింది.
- మగధ రాజ్యానికి ఉత్తరంగా గణతంత్ర ప్రభుత్వాన్ని కలిగిన వజ్జి అనే మహాజనపదం ఉండేది.

పై పటమును చదివి మహాజనపదాల పేర్లను రాయండి.

______________________________________________

______________________________________________

పెద్ద రాజ్యాలను సామ్రాజ్యాలు అంటారు. వాటి రాజులను చక్రవర్తులు అంటారు.

**మౌర్య సామ్రాజ్యం:**

భారత ఉపఖండంలోని తొలి చక్రవర్తులలో మగధ సామ్రాజ్యాన్ని పాలించిన చంద్రగుప్త మౌర్యుడిని ఒకరిగా చెప్పవచ్చు. మౌర్య సామ్రాజ్యాన్ని గురించి తెలుసుకోవడానికి అప్పటి కాలాన్ని గురించి రాసిన చంద్రగుప్తుడి మంత్రి అయిన కౌటిల్యుడు రాసిన 'అర్థశాస్త్రం' అన్న పుస్తకంతో పాటు చంద్రగుప్తుని ఆస్థానంలో గల గ్రీకు రాయబారి మెగస్తనీస్ రాసిన 'ఇండికా' అనే మరొక ముఖ్య పుస్తకం ఉపయోగపడుతుంది. ఇంకా అశోకుని కాలంలో వివిధ ప్రాంతాలలో వేయించిన శాసనాల ద్వారా మనకు ఆనాటి సంగతులు తెలుస్తాయి.

**మౌర్య సామ్రాజ్యం గురించి తెలిపే ఆధారాలు ఏవి?**

______________________________

______________________________

**అశోకుడు :**

మౌర్యులలో ప్రసిద్ధి చెందిన పాలకుడు అశోకుడు, కళింగను (నేటి ఒడిశా) జయించడానికి యుద్ధం చేసాడు. యుద్ధంలో హింస, రక్తపాతం చూసి అతను దు:ఖించాడు. దాంతో ఇక ముందు యుద్ధం చేయనని ప్రకటించి ధర్మాన్ని పాటించాలని నిర్ణయించుకున్నాడు.



అశోక చక్రవర్తి

**కళింగ యుద్ధం అశోకునిపై ఎలాంటి ప్రభావాన్ని చూపింది?**


______________________________

______________________________

అశోకుని ధర్మంలో దేవతలకు పూజలు, బలులు ఇవ్వడం అనేవి లేవు. అశోకుడు బుద్ధుని బోధనల ద్వారా ప్రభావితుడయ్యాడు. తమ మతాన్ని పొగడడం, ఇతర మతాలను విమర్శించడం తప్పని, ప్రతి ఒక్కరూ ఇతరుల మతాన్ని గౌరవించాలని చెప్పాడు. అశోకుడు తన సందేశాలను శాసనాల రూపంలో రాళ్ళపైనా, స్తంభాలపైనా చెక్కించాడు.



అశోకుని శిలాశాసనం




పటం 1 మౌర్యసామ్రాజ్యంలోని ముఖ్యమైన నగరాలను, ప్రాంతాలను చూపే పటం

మౌర్య సామ్రాజ్యం పతనం చెందిన తరువాత తెగల నాయకులు చిన్న రాజ్యాలుగా అవతరించారు. వారిలో ఆంధ్ర శాతవాహనులు నర్మదానది నుండి కృష్ణా, గోదావరి డెల్టా వరకు విస్తరించి విశాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

## స్పందన పత్రం :

1) మౌర్య సామ్రాజ్య స్థాపకుడు ( )

ఎ) చంద్రగుప్త మౌర్యుడు బి) అశోకుడు సి) మహాపద్మ నందుడు

2) అశోకుడు చివరగా చేసిన యుద్ధం? ( )

ఎ) మరాఠా బి) కళింగ సి) బెంగాల్

3) బుద్ధుని బోధనల ద్వారా ప్రభావితుడైన చక్రవర్తి? ( )

ఎ) శివాజీ బి) అక్బరు సి) అశోకుడు

# 7 ప్రజాస్వామ్య ప్రభుత్వాలు - స్థానిక సంస్థలు

ఆశించిన ఫలితాలు ...
- ప్రజాస్వామ్య ప్రభుత్వాల వలన ప్రయోజనాలను వివరిస్తారు.
- స్థానిక సంస్థల విధులను పేర్కొంటారు.

ప్రభుత్వం అనగా సమాజంలో అందరికోసం నిర్ణయాలు తీసుకోవడానికి ఏర్పాటు చేయబడిన సంస్థ. ప్రభుత్వాలు కొన్ని నియమాలు, నిబంధనల ద్వారా సమాజం అభివృద్ధి చెందడానికి ప్రజల తరపున, ప్రజల కోసం నాయకత్వం వహించి, నిర్ణయాలు చేసి అమలు చేస్తాయి. ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తుంది.

## కృత్యం - 1

➡ మనందరి కోసం ప్రభుత్వం చేసే పనులను కొన్నింటిని రాయండి?

_______________________________________________


_______________________________________________

విభిన్న ప్రజల విభిన్న అభిప్రాయాలను ఇముడ్చుకుంటూ సమాజంలో అన్యాయం, అణచివేతకు పాల్పడే శక్తులను నియంత్రించగలిగే ప్రభుత్వమే ప్రజాస్వామ్య ప్రభుత్వం.

భారతదేశం ప్రజాస్వామ్య దేశం. విభిన్న మతాలు, భావాలు, విభిన్న సంస్కృతులు, ఆకాంక్షలు గల సమాజంలో ప్రజలందరి అవసరాలకి అనుగుణంగా ప్రభుత్వం పని చేయవలసి ఉంటుంది.


ప్రజాస్వామ్య దేశంలో ప్రజలందరికీ సమాన అవకాశాలుంటాయి. 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులు తమకున్న ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుంది.

ప్రజాస్వామ్యానికి అమెరికాకు చెందిన అబ్రహాం లింకన్ ఇచ్చిన నిర్వచనం "ప్రజల యొక్క ప్రజల చేత, ప్రజల కోసం నడిచే ప్రభుత్వం." ఈ నిర్వచనాన్ని గురించి ఆలోచించండి. మీరు దానితో ఏకీభవిస్తారా? ఎందుకు? చర్చించండి.



అబ్రహాం లింకన్

## వివిధ స్థాయిలలో ప్రభుత్వాలు




## కృత్యం - 1

పై చార్టును చదివి దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

- ➡ స్థానిక సంస్థలు ఎన్ని రకాలు? అవి ఏవి?
- ➡ గ్రామీణ స్థానిక సంస్థలు ఏవి?
- ➡ పట్టణ స్థానిక సంస్థలు ఏవి?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గురించి రాబోయే తరగతులలో తెలుసుకుందాం. ఈ పాఠంలో స్థానిక సంస్థల గురించి తెలుసుకుందాం.

## గ్రామీణ సంస్థలు



గ్రామ సభ

**గ్రామ పంచాయతీ :** గ్రామంలో ప్రజలకు పౌర సౌకర్యాలు కల్పించడానికి గ్రామ పంచాయతీ కృషి చేస్తోంది.

గ్రామ సమస్యలను ప్రజలే పరిష్కరించుకునే అవకాశం గ్రామ పంచాయతీ ద్వారా ఉంది. సర్పంచ్ గ్రామ పంచాయతీ పెద్ద. ఇతనిని గ్రామ ప్రజలు ఎన్నుకుంటారు. గ్రామ సభ గ్రామ పంచాయతీ పనులను పర్యవేక్షిస్తుంది, పరిశీలిస్తుంది. గ్రామంలోని ఓటర్లు, పంచాయతీ సభ్యులు, సర్పంచ్ ఈ గ్రామ సభలో సభ్యులుగా ఉంటారు.

**మీ గ్రామ పంచాయతీ ఏయే పనులు చేస్తుంది? :**

______________________________

______________________________

______________________________

**మండల పరిషత్ :** ప్రతి మండలంలో దాదాపుగా 20 గ్రామ పంచాయతీల నుండి ఎన్నికైన మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎం.పి.టి.సి.) సభ్యులు తమలో ఒకరిని మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నుకుంటారు. వీరు మండల ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలు చేపడతారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయుటలో బాధ్యత వహిస్తారు.

**జిల్లా పరిషత్ :** ప్రతి మండలంలోని ప్రజలు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్.పి.టి.సి.) సభ్యుడిని ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారు. జిల్లాలో వీరి నుండి ఒకరిని జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నుకుంటారు. అన్ని మండల పరిషత్తులు జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలో పనిచేస్తాయి. జిల్లా అభివృద్ధి కొరకు ప్రణాళికలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులను గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు అందజేస్తారు.

## గ్రామీణ సంస్థలు

దిగువ పట్టికను మీ ఉపాధ్యాయుని సహాయంతో పూరించండి.

| గ్రామ పంచాయతీ | మండల పరిషత్ | జిల్లా పరిషత్ |
|---|---|---|
| | | |

## పట్టణ సంస్థలు

నగరాలు, పట్టణాలలో ప్రజలకు పౌరసౌకర్యాలు కల్పించడానికి పురపాలక సంస్థలు ఉన్నాయి. గ్రామ పంచాయతీలాగానే పురపాలక సంస్థలు కూడా ఎన్నికల ద్వారానే ఏర్పాటవుతాయి. నగర ప్రాంతాలను కూడా వార్డులుగా విభజిస్తారు. వార్డులకు ప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటారు. జనాభాను దృష్టిలో పెట్టుకొని మనకు మూడు రకాల పురపాలక సంస్థలు ఉన్నాయి.

అవి 1. నగర పంచాయతీ, 2. మున్సిపల్ కౌన్సిల్, 3. మున్సిపల్ కార్పొరేషన్.
ఛైర్మన్ లేదా మేయర్ ఈ సంస్థలకు పెద్దగా వ్యవహరిస్తారు.










## కృత్యం - 4

➡ గ్రామసభలో ఏయే అంశాలు చర్చిస్తారు?

___________________________

➡ గ్రామ పంచాయతీ విధులకు, పురపాలక సంస్థ విధులకు తేడాలను రాయండి?

___________________________

# 8 మన సమాజంలో వైవిధ్యం

ఆశించిన ఫలితాలు ...

- ➡ వివిధ సంస్కృతులను తెలుసుకుని ప్రశంసిస్తారు.
- ➡ భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలపగలుగుతారు.

## మన పరిసర ప్రాంతంలో వైవిధ్యం :

మీ తోటివారిలో ఎవరైనా మిమ్మల్ని ఖచ్చితంగా పోలి ఉన్నారా? ప్రజలు చూడడానికి వేరుగా, ప్రాంతాలు, సంస్కృతులు, మతాలవారి వేరువేరుగా ఉంటారు. రకరకాల ప్రజలు అంటే రకరకాల నేపథ్యం గలవారు, వివిధ మతాలు, సంస్కృతులవారు వైవిధ్యభరితంగా కలిసి జీవిస్తుంటారు.

**మీ పరిసర ప్రాంతంలో ఇటువంటి వైవిధ్యానికి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.**

________________________________________

________________________________________

________________________________________


### కృత్యం - 1

- ➡ మీకు తెలిసిన కొన్ని పండుగల పేర్లు రాయండి?
- ➡ మీకు తెలిసిన కొన్ని భాషల పేర్లను రాయండి?









➡ ప్రక్క బొమ్మలను చూసి ఏయే అంశాలలో భిన్నత్వం కనిపిస్తుందో చెప్పండి? ఇటువంటి మరికొన్ని ఉదాహరణలు చెప్పండి?

## భారతదేశంలో వైవిధ్యం:

భారతదేశంలోని రాష్ట్రాలవారు తమ సొంత భాష, సంస్కృతి, ఆహారపు అలవాట్లు కలిగి ఉన్నారు. ఒక రాష్ట్రంలో గల ప్రజలు కూడా వేరు వేరు భాషలు మాట్లాడడం, వివిధ మతాలు అనుసరించడం, తినే ఆహారం వేరుగా ఉండడం, వివిధ రకాల పండుగలు జరుపుకోవడం, భిన్నమైన దుస్తులు ధరించడం చూస్తున్నాం. ఈ విధంగా ఒకరి దుస్తులు, ఆహారం, పండుగలు, భాష, మత సాంప్రదాయాలను మరొకరు కాలక్రమంలో అలవాటు చేసుకోవడం ఆసక్తిని కలిగిస్తుంది. దీనివల్ల ప్రతి ఒక్కరి జీవితం మరింత వైవిధ్యంతో సుసంపన్నంగా రూపొందుతుంది.

## వైవిధ్యం ఎలా ఏర్పడుతుంది?

అన్ని కాలాలలోను ప్రజలు కొత్త ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్ళి అక్కడ స్థిరపడేవారు. కొన్నిసార్లు వర్తకం కోసం వెళ్ళారు. కొన్నిసార్లు వరదలు, కరువులు, అంటువ్యాధుల వల్ల ఇళ్ళను వదిలివెళ్ళారు. అలాగే యుద్ధాలు, సంఘర్షణల వల్ల దూరప్రాంతాలకు వెళుతూ వారితో పాటు వారి భాషలు, మతాలు, సంస్కృతులను కొత్త ప్రదేశాలకు తీసుకొని వెళ్ళారు. ఆ కొత్త ప్రదేశాలలో కూడా వాటిని అనుసరించారు. క్రమంగా ఆ ప్రాంతపు ప్రజలతో కలిసిపోయి అక్కడివాళ్ళ సంప్రదాయాలను తమలో విలీనం చేసుకున్నారు. తమ విషయాలను అక్కడివారికి నేర్పేవారు.

### కృత్యం - 2

➡ ప్రజలు క్రొత్త ప్రాంతాలకు వలస వెళ్ళటం వల్ల వారి సాంప్రదాయాలలో ఎటువంటి మార్పులు సంభవిస్తాయి?

➡ మీ ప్రాంతంలో అన్ని మతాలవారు కలసి జరుపుకునే పండుగల పేర్లు చెప్పండి?

➡ భిన్నత్వంలో ఏకత్వం అనగానేమి?

➡ భారతదేశ ప్రజలలో ఐకమత్యానికి దోహదపడిన పరిస్థితులను రాయండి.

# 9 స్త్రీ, పురుష సమానత్వం

ఆశించిన ఫలితాలు ...

➪ స్త్రీ, పురుష సమానత్వానికి కృషి చేస్తారు.

## కృత్యం - 1


నాడు


నేడు

➡ ప్రక్కనున్న బొమ్మలు ఆధారంగా మీ అభిప్రాయాన్ని చెప్పండి.

నేడు పురుషులతో పాటు సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో ముందుండడం చూస్తున్నాం. అయినప్పటికీ కొన్ని ప్రాంతాలలో, సందర్భాలలో, అవకాశాలలో మహిళలు సమానత్వాన్ని పొందడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఆడ పిల్లల సంఖ్య మగ పిల్లల సంఖ్యతో సమానంగా ఉండకపోవడం ఆందోళన కలిగించే విషయం.

**స్త్రీ, పురుషులు వేర్వేరుగా చేసే పనుల జాబితాను రాయండి.**

స్త్రీలు : ______________________


పురుషులు : ______________________

స్త్రీ, పురుషుల మధ్య ముఖ్యంగా రెండు రకాల భేదాలు మనకు కనిపిస్తాయి. ఒకటి శారీరకమైన తేడా, రెండవది సామాజికమైన చిన్నచూపు, స్త్రీలను పురుషుల కంటే తక్కువగా భావించే కొందరు పురుషుల భావనే స్త్రీల అసమానతకు, వివక్షకు ఒక కారణం. దీనినే సామాజికమైన తేడా లేదా లింగపరమైన తేడా అని చెప్పుకోవచ్చు.

**అబ్బాయిలతో పోల్చినపుడు చాలా తక్కువ మంది అమ్మాయిలు మాత్రమే పెద్ద చదువులు చదవడానికి కారణాలు ఏమిటి?**

______________________

______________________




➡ ప్రక్క బొమ్మ ఆధారంగా నేటి మహిళలు చేస్తున్న వివిధ పనులను రాయండి?


**మీ ప్రాంతంలో అమ్మాయిలుకానీ, అబ్బాయిలుకానీ వివక్షకు గురయ్యే అంశాల జాబితా రాయండి.**

అమ్మాయిలు : ______________________________

అబ్బాయిలు : ______________________________

### మారుతున్న నేటి పరిస్థితులు :

జనాభాలో సగం ఉన్న స్త్రీలు నేడు పరిపాలన, ఉద్యోగాలు, వ్యాపారాలు, స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సమాజ అభివృద్ధిలో పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారు.



16.2 భారత్‌లో ప్రథమ మహిళా రైలింజన్ డ్రైవర్ అయిన సురేఖా యాదవ్

### స్పందన పత్రం :

1. నేడు స్త్రీల పట్ల వివక్షకు గల కారణాలను తెలుపండి?

2. పురుషులతో సమానంగా స్త్రీలు అభివృద్ధి చెందడానికి చేపట్టవలసిన కొన్ని చర్యలను సూచించండి.

# 10 భారతదేశం - మతాలు

ఆశించిన ఫలితాలు ...
- వివిధ మతాలను గురించి తెలుసుకుంటారు.
- మతసామరస్యాన్ని పెంపొందించుకుంటారు.


## కృత్యం - 1

1. మీకు తెలిసిన మతాల పేర్లను చెప్పండి?
2. మీకు తెలిసిన మత గ్రంథాలను చెప్పండి?

| మతము | పూజించే దేవతలు | మత గ్రంథాలు | మతసారం |
|---|---|---|---|
| 1. హిందూ మతం | ప్రకృతి శక్తులు, రాముడు, శివుడు | వేదాలు, రామాయణం, మహాభారతం, భాగవతం | వైదిక యజ్ఞాలు, తపస్సు ద్వారా మోక్షాన్ని పొందవచ్చు. |
| 2. క్రైస్తవ మతం | ఏసుక్రీస్తు | బైబిల్ | శాంతి, ప్రేమ, కరుణలకు ప్రాధాన్యమిస్తుంది. శత్రువులను కూడా ప్రేమతో గెలవాలని చెబుతుంది. |
| 3. ఇస్లాం మతం | అల్లా | ఖురాన్ | త్యాగము, సోదర భావం |
| 4. బౌద్ధ మతం | బుద్ధుడు | త్రిపీఠకాలు | నిరాండబర జీవితం |
| 5. జైన మతం | మహావీరుడు | త్రిరత్నాలు | జీవ హింస చేయరాదు. |

పై మతాలే కాకుండా అనేక ఇతర మతాలు భారతదేశంలో కలవు.

## వివిధ మతాలు - చిహ్నాలు




## కృత్యం - 2

ముందు పేజీలో పట్టికను ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానాలను చెప్పండి.

1. అన్ని మతాల అంతిమ సారం ఏమిటి?

___________________________

2. భారతదేశము యొక్క గొప్పతనాన్ని పై పట్టికను బట్టి మీ సొంత వాక్యాలలో చెప్పండి?

___________________________

3. మీకు తెలిసిన కొన్ని మతసామరస్యాన్ని తెలిపి సంఘటనలను చెప్పండి?

___________________________

**4. జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. బైబిల్ | ( ) | ఎ) హిందూ మతం |
| 2. వర్ధమాన మహావీరుడు | ( ) | బి) గౌతమ బుద్ధుడు |
| 3. భగవద్గీత | ( ) | సి) ఇస్లాం మతం |
| 4. బౌద్ధ మతం | ( ) | డి) జైన మతం |
| 5. మహ్మద్ ప్రవక్త | ( ) | ఇ) క్రైస్తవ మతం |


మత సామరస్యాన్ని తెలుపు చిత్రం

# 11 భాష - లిపి

ఆశించిన ఫలితాలు ...
- వివిధ భాషలు, వాటి లిపిలును తెలుసుకుంటారు.

## కృత్యం - 1

1. జంతువులు వాటి అవసరాలను ఎలా తెలుపుతాయో చెప్పండి?
2. మీకు తెలిసిన కొన్ని భాషల పేర్లను రాయండి?

### భాష

మన అభిప్రాయాలను ఎదుటువారికి తెలపడానికి ఉపయోగపడే సాధనమే “భాష”.

### లిపి

భాషలో గుర్తులను లిపి అందురు. కొన్ని భాషలకు (గిరిజన భాషలు) లిపి ఉండకపోవచ్చు.




చిత్రం - 14.1 హైదరాబాద్ రైల్వే బోర్డు ఫోటో




14.2 వివిధ భాషలు, లిపులు

## కృత్యం - 2

1. నిత్య జీవితంలో భాష యొక్క ఉపయోగాలను రాయండి?

# నీవు నేర్చుకున్నది తెలుసుకో

**1. ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబును ఎదురుగా నున్న బ్రాకెట్ నందు రాయండి.**

1. పటానికి పైన ఏ దిక్కును సూచిస్తారు? ( )

ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

2. భూమికి నమూనా ఏది? ( )

ఎ) పటము బి) గ్లోబు సి) ఎ మరియు బి డి) ఏదీ కాదు

3. భూమిపై గల ఎత్తు పల్లాలను ఏమందురు? ( )

ఎ) మైదానాలు బి) పర్వతాలు సి) భూస్వరూపాలు డి) పైవన్నీ

4. మౌర్య సామ్రాజ్య స్థాపకుడు ఎవరు? ( )

ఎ) చంద్రగుప్త మౌర్యుడు బి) అశోకుడు సి) శివాజీ డి) అక్బర్

5. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఎవరు? ( )

ఎ) సర్పంచ్ బి) మేయర్ సి) మెంబర్ డి) ఓటర్

**2. ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

6. మన అభిప్రాయాలను ఎదుటి వారికి తెలపడానికి ఉపయోగపడే సాధనమే ____________

7. గ్రామాలలో ప్రజలకు సౌకర్యాలను కల్పించే సంస్థ ____________

8. ఇక ముందు యుద్ధాలు చేయను అని ప్రకటించిన చక్రవర్తి ____________

9. శిలాయుగంలో నిప్పును కనుగొన్నారు ____________

10. వాస్తవ దూరాన్ని తగ్గించి పటాన్ని గీయడానికి తోడ్పడేది ____________

**3. ఈ క్రింది వాక్యాలలో తప్పు / ఒప్పులను గుర్తించండి.**

11. భూమిపై నిలువుగా గీయబడిన ఊహారేఖలే అక్షాంశాలు. ( )

12. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన వృత్తి వ్యవసాయం. ( )

13. మెగస్తనీస్ అర్థ శాస్త్రము అను పుస్తకాన్ని రాసారు. ( )

14. భారతదేశంలో అనేక మతాలు, భాషలు, సంస్కృతులు ఉన్నాయి. ( )

15. నేడు స్త్రీలు అన్ని రంగాలలోను రాణిస్తున్నారు. ( )

**4. ఈ క్రింది వానిని జతపరుచుము.**

| | | | |
|---|---|---|---|
| 16. | గౌతమ బుద్ధుడు | (     ) | ఎ) భాష |
| 17. | అశోకుడు | (     ) | బి) స్కేల్ |
| 18. | పటము | (     ) | సి) కళింగ యుద్ధం |
| 19. | మెగస్తనీస్ | (     ) | డి) బౌద్ధ మతము |
| 20. | తెలుగు | (     ) | ఇ) ఇండికా |

**5. ఈ క్రింది వానిని భారతదేశ పటములో గుర్తించండి.**

1. మగధ  2. కళింగ  3. ఆంధ్రప్రదేశ్  4. కాశీ  5. బంగాళాఖాతం

